ప్రతిష్ఠానోత్సవాలకు రండి..

కేటీఆర్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న నేతలు

వీర్నపల్లి, ఆగస్టు16: లాల్‌సింగ్ తండాలో ఈ నెల 26, 27, 28 తేదీల్లో నిర్వహించే జగదాంబదేవీ, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు శుక్రవారం తండా వాసులు ఆహ్వాన పత్రిక అందించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, నేతలు రాజునాయక్, రాంరెడ్డి, జగన్ ఉన్నారు.

స్కూల్‌కు డీజే వితరణ

వేములవాడ రూరల్, ఆగస్టు 16: నూకలమర్రి జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కు 2002 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ. 25 వేల విలువైన డీజే బాక్స్‌లను హెచ్ఎం సదానందంకు శుక్రవారం అందజేశారు. పూర్వవిద్యార్థులు ప్రశాంత్ కుమార్, నారాయణ, తిరుపతి, మోహన్, మల్లేశ్, గణేశ్, రాజు, సాగర్, శ్రీను, కిరణ్, నవీన్, పర్శరాములు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా చావల శాంతమ్మ, భర్త కృపారావు, R/o. క్రిస్టియన్‌పాలెం, ఎర్రబెల్లి, ప్రకాశం జిల్లా గారు రాజన్న సిరిసిల్ల జిల్లా & పట్టణంలో తుక్కారావుపల్లి/గణేష్‌నగర్ లొకాలిటీలో సర్వే నెం. 800, విస్తీర్ణం 243.05 చ.గ.లలో గృహనిర్మాణం చేయుట కొరకు లోను నిమిత్తము " CANFIN HOMES LTD " కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ చావల శాంతమ్మ గారు ఇట్టి ప్లాటును తప్పుకు సంపత్‌కుమార్, తండ్రి రాజయ్య, R/o. B.Y నగర్, సిరిసిల్ల గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 9052/2019 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం. 4259/2011 గలది పోయినదని చావల శాంతమ్మ గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజుపై గాని, పై ప్రాపర్టీపై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో కేన్‌ఫిన్ హోమ్స్ లి|| కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ మురహరపురి, కరీంనగర్. సెల్: 9666077777, 9141499999.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.

NT- 326217

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం||లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం||లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.

NT-98210

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

హామీల అమలు చేతగాకే రాద్ధాంతం

- కేటీఆర్‌ను విమర్శిస్తే సహించం
- బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేటలో విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 16: ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేతగాకే కాంగ్రెస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నరు..కేటీఆర్ యథాలాపంగా మాట్లాడిన మాటలకు ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పినా నిరసనల పేరిట ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నరు' అంటూ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాశ్ మండిపడ్డారు. సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్‌పై నోరుపారేసుకుంటే సహించబోమని హెచ్చరించారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేటలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన తప్పకుండా పోరాటం చేస్తామని తేల్చిచెప్పారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సందీప్, నాయకులు నమిలికొండ శ్రీనివాస్, అజ్మీరా తిరుపతినాయక్, సీత్యానాయక్, కొర్రి అనిల్, ఎన్గందుల నర్సింలు, బ్రహ్మచారి, పందిర్ల పర్శరాములు, జీ సుధాకర్‌రావు, సద్దాం, ఉస్మాన్, ఎస్. నాగరాజు, ప్రభునాయక్ ఉన్నారు.

వచ్చే నెలాఖారులోగా సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ ఎన్ భీమ్యానాయక్
- రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశం

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భీమ్యానాయక్

కలెక్టరేట్, ఆగస్టు 16: జిల్లాలోని రైస్‌మిల్లర్లు సెప్టెంబర్ నెలాఖారులోగా సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ ఆదేశించారు. శుక్రవారం 2023-24 యాసంగి సీజన్ సీఎంఆర్ రా-రైస్ లక్ష్యంపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023-24 యాసంగిలో 1,34,861 క్వింటాళ్ల రా-రైస్ ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకు 63,742 క్వింటాళ్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సీఐ) సివిల్ సప్లైశాఖలకు అప్పగించిందని వెల్లడించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని గడువులోగా ఎఫ్‌సీఐ, సివిల్ సప్లయ్‌కు సీఎంఆర్ రైసు రా-రైస్ అందజేయాలని నిర్దేశించారు. ఎట్టి పరిస్థితుల్లో గడువు పొడించమని స్పష్టం చేశారు. అనంతరం జిల్లాలోని మిల్లుల వారిగా ఇచ్చిన లక్ష్యం వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటి వరకు రా-రైస్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను నిత్యం తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రా-రైస్ మిల్ యా జమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం విధించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. గన్ని బ్యాగుల సమస్యను పరిష్కరించాలని రైస్ మిల్లుల యాజమానులు అదనపు కలెక్టర్‌ను కోరారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్రప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

శిరీష ఇంటికి అధికారులు

వివరాలు సేకరిస్తున్న వైద్యాధికారులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 16: నారాయణపూర్‌లో మూడు రోజుల క్రితం మృతి చెందిన శిరీష ఇంటికి శుక్రవారం వైద్య సిబ్బంది చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి బంధువుల ద్వారా శిరీష ఆరోగ్య పరిస్థితిపై విచారణ చేపట్టారు. ఈ నెల 5న సిరిసిల్లకు వెళ్లిన శిరీష గుండె సంబంధ సమస్యను గుర్తించి సీరియస్‌గా ఉందని హైదరాబాద్‌కు వెళ్లాలని సూచించినట్లు తెలిపారు. 6న సిద్దిపేటలోని హాస్పిటల్‌కు వెళ్లగా అక్కడి వైద్యులు కూడాఅదే మాట చెప్పగా పిల్లల బాగోగులు చూసేవారు లేరనే కారణంతో ఈ నెల 7న ముస్తాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేరింది. పరిస్థితి విషమించం డంతో 13న హైద్రాబాద్‌లోని నిమ్స్‌కు, తర్వాత కోఠి హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే కడుపులో ఉన్న బిడ్డ మృతి చెందిందని డాక్టర్లు నిర్ధారించిన కొద్ది సేపటికే తల్లి శిరీషకూడా మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా 12న శిరీషకు డెంగ్యూ ఉన్నట్లు పరీక్షల్లో తేలగా హైదరాబాద్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యులు రిపోర్ట్‌లను తీసుకుని మృతికి గల కారణాలపై ఆరా తీశారు. ఎంసీహెచ్ పీవో అంజెలియా, డీపీవో ఉమ, మండల వైద్యాధికారి స్రవంతి, చిరంజీవి, హిమజ ఉన్నారు.

సభ్యులందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి

- విలేకరుల సమావేశంలో పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల బాలయ్య

మాట్లాడుతున్న గాజుల బాలయ్య

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 16 : పద్మశాలీ సంఘం ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల బాలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 18న రాష్ట్ర పద్మశాలీ సంఘం ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. సిరిసిల్లలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘం భవనంలో, వేములవాడ పద్మశాలీ సంఘ భవనంలో ఓటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 1660 ఓట్లు ఉన్నాయని, 13మండలాలకు చెందిన నిర్ణీత సమయానికి ఓటు వేయాలని కోరారు. ఉదయం 7గంటల నుంచి సాయం త్రం 4గంటల వరకు ఓటింగ్ సమయం ఉంటుందని చెప్పారు. సభ్యత్వం కలిగిన స్లిప్‌తో పాటు ఆధార్ కార్డు వెంట తెచ్చుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించా రు. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బూర మల్లేశం, వల్లకాటి రాజుకుమార్ పోటీలో ఉన్నారని వీరిలో తమకు నచ్చిన వారికి ఓటు వేసి పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం కొండా ప్రతాప్ మాట్లాడుతూ పద్మశాలీ సంఘం జిల్లా కమిటీ ఎన్నికల నిర్వహణ కు నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఎన్నికల కమిటీ అధ్యక్షుడిగా గోనె ఎల్లప్పతో పాటు కొండ ప్రతాప్, నాగుల విష్ణుప్రసాద్, గడ్డం విఠల్, గాజుల హరిని కమిటీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. జిల్లా పద్మశాలీ సంఘం సభ్యత్వం తీసుకోవాలని ఆసక్తి కలిగిన వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా పద్మశాలీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోనె ఎల్లప్ప, కోశాధికారి గడ్డం విఠల్, ఉపాధ్యక్షుడు జక్కని లక్ష్మీనారాయణ, నాగుల విష్ణుప్రసాద్, గాజుల హరి, వెంగళ రవీందర్, వెంగల కృష్ణ,హరి, రిక్కుమల్లె సంపత్, బాలకృష్ణ, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

వాహన పన్నులు చెల్లించాలని కళాప్రదర్శనలు

వేములవాడ రూరల్, ఆగస్టు 16: వాహన పన్నులను చెల్లించాలని సిరిసిల్ల జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి కళాకారులు శుక్రవారం వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి రోడ్డు, కోరుట్ల రోడ్డు, చెక్కపల్లిరోడ్డు, తిప్పాపూర్ బస్టాండ్‌లో ఆటపాటలతో అవగాహన కల్పించారు. పన్నులు కట్టి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కళాకారులు గడ్డం దేవయ్య, పూడురి సంజీవ్, అంతడపుల జాన్సీ, లావణ్య, శ్రీలత, శిరీష ప్రజలు పాల్గొన్నారు.

బోయినపల్లి, ఆగస్టు 16: బోయినపల్లి లో వాహనాల రవాణా త్రైమాసిక ఫీజులు టాక్సి బకాయిల చెల్లింపులపై తెలంగాణ సాంస్కృతిక సారథి రాజు కళా బృందం కళా ప్రదర్శనలు నిర్వహించింది. ఈ సందర్భంగా రవాణా వాహనాల టాక్స్‌లు బకాయిలు 50 శాతం జరిమానాతో స్వచ్ఛందంగా చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు దేవయ్య, సంజీవ్, ఝాన్సీ, లావణ్య,కి న్నెర శ్రీలత, శిరిష పాల్గొన్నారు.

వైద్యులకు ప్రాణ రక్షణ కల్పించాలి

సిరిసిల్ల మెడికల్ కాలేజీ ఎదుట నిరసన తెలుపుతున్న వైద్యులు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 16: వైద్యులకు ప్రాణ రక్షణ కల్పించాలని తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్(టీటీజీడీఏ) జిల్లా కార్యదర్శి డాక్టర్ కందుకూరి అరుణ్ డిమాండ్ చేశారు. కోల్‌కతా మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థినిపై జరిగిన దాడిని ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజి ఎదుట టీటీజీడీఏ వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ దవాఖానల్లో సెక్యూరిటీ పెంచాలన్నారు. టీటీజీడీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంతోష్‌కుమార్, డా. సాంబరాజు, సాధన, శ్రవణ్ పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్య

తెలంగాణ చౌక్, ఆగస్టు 16: జిల్లాలో ముగ్గురు వేర్వేరు కారణాలతో శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నారు. సిరిసిల్ల టౌన్ సీఐ కే కృష్ణ వివరాల ప్రకారం..సిరిసిల్లలోని బీవైనగర్‌కు చెందిన కొండ భాను(35) పట్టణంలో కొన్నేళ్లుగా ఆటోమొబైల్ షాపు నిర్వహిస్తున్నాడు. ఎనిమిది నెలలుగా షాపు సరిగ్గా నవడకపోవడంతో ఆర్థికంగా నష్టపోయాడు. శుక్రవారం ఉదయమే షాపునకు వెళ్లివస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన భాను తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఉరేసుకొని విగతజీవిగా కనిపించాడు. భానుకు భార్య దీప్తి, కూతురు,కొడుకు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. అలాగే అంబికానగర్‌కు చెందిన సిరిమల్ల లక్ష్మీనారాయణ(74) తాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెంది ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కొడుకు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

బీజేపీ నేత బలవన్మరణం..

దేవేందర్‌రెడ్డి (ఫైల్)

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 16: ఎల్లారెడ్డిపేటకు చెందిన బీజేపీ సీనియర్ నేత నేవూరి దేవేందర్‌రెడ్డి(50) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల వివరాల ప్రకారం కొంతకాలంగా దేవేందర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలు హాస్పిటళ్లు తిరిగిన నయం కాక పోవడంతో మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి మద్యంతో పాటు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య నర్మద ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నారు. మృతుడికి కుమారుడు, కూతురు ఉన్నారు.

పెద్దూరులో నిరసన తెలుపుతున్న వీలిన గ్రామాల ఐక్యవేదిక నేతలు

పంచాయతీలుగా మార్చేదాకా పోరు

- పెద్దూరులో అఖిలపక్ష నేతలతో కలిసి వీలిన గ్రామాల ప్రజల నిరసన

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 16: సిరిసిల్ల మున్సిపల్‌లో వీలినమైన ఏడు గ్రామాలను పంచాయతీలుగా మార్చాలంటూ వీలిన గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. పెద్దూరులో అఖిల పక్షనాయకులతో కలిసి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాన్ని ఆపబోమని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్య రెడ్యానాయక్, చెన్నమనేని కీర్తి, కమాలకర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణరావు, విడుగుల రాజ్ బాలరాజు, గండ్ర రమేశ్‌రావు, బెజ్జూరపు నారాయణగౌడ్, తమ్మటి జీవన్, ర్యా కం రమేశ్, దేవాగౌడ్, లడ్డుబాయి, రవీందర్, ఐక్య వేదిక నాయకులు అనిల్, సలేంద్రి బాలరాజు ఉన్నారు.

దేశంలో ఎక్కడాలేనివిధంగా రుణమాఫీ

- 34 కుల సంఘాల భవనాలకు నిధులు
- విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఆగస్టు 16: దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కారుకే దక్కిందని ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడలోని 13,19వ వార్డులో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 34 కుల సంఘ భవనాల నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నిధులను మంజూరు చేస్తామన్నారు. ఇటీవల కొన్ని భవనాలకు టెండర్ పూర్తి చేసుకొని నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. సామాజిక భవనాలు, కుల సంఘాల సమావేశాల నిర్వహణకు, సమస్యల పరిష్కారానికి వేదికలుగా ఉపయోగడుతాయన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ సహాయం అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే కొన్ని ఆమలు చేశామని గుర్తు చేశారు. నూతన పింఛన్లు , రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. రోడ్డు వెడల్పుతో పాటు పట్టణంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్ బింగి మహేశ్, సెస్ డైరెక్టర్ నామాల ఉమా, కౌన్సిలర్లు అజయ్, పట్టణాధ్యాక్షుడు శ్రీనివాస్, వెంకటస్వామి, నాయకులు శ్రీనివాస్, రాకేస్, శంకర్, శ్రీనివాస్, మధు తదితరులు ఉన్నారు.

హెల్త్‌క్యాంపు సందర్శన

రుద్రంగి, ఆగస్టు 16: రుద్రంగిలో శుక్రవారం పర్యటించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వైద్యాధికారులు నిర్వహిస్తున్న హెల్త్‌క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ప్రభుత్వ విప్‌కు షుగర్, బీపీ పరీక్షలు చేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేసుకోవాలని, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మీ ప్రసన్న, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు చెలుకల తిరుపతి, కొమురె శంకర్, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, రాజలింగం, మహేష్, యాదయ్య, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా చండీయాగం

చండీయాగంలో పాల్గొన్న పద్మశాలీ సంఘం నాయకులు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 16: సిరిసిల్ల శివ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహాచండీ యాగం నిర్వహించారు. ఇందులో భాగంగా శాంతి పాఠం, గోపూజ, గణపతి పూజ, రుత్విగ్వరణం యాగశాల ప్రవేశం, మండలారాధన, ప్రధాన కళశస్థాపన, జప పారాయణం, అగ్ని మథనం, అగ్ని ప్రతిష్ఠ, మహా లింగార్చన చేశారు. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య మహా యాగం జరిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు గోలి వెంకటరమణ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, పద్మశాలి సంఘం కార్యదర్శి మండల సత్యం, ఉపాధ్యక్షుడు గాజుల బాలయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బీజేపీ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్ పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతం

- జిల్లావ్యాప్తంగా కిటకిటలాడిన ఆలయాలు
- మహిళా భక్తుల అర్చనలు, పూజలు

వేములవాడ టౌన్: మహాలక్ష్మీ ఆలయంలో అమ్మవారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు

వేములవాడ టౌన్ , ఆగస్టు 16: శ్రావణ శుక్రవారం సందర్భంగా వేములవాడ రాజన్న, మహాలక్ష్మీ ఆలయాలు శుక్రవారం మహిళా భక్తుల తో కిటకిటలాడాయి. ముత్తైదువలు 'వరల క్ష్మీ దేవి వరాలివ్వమ్మా' అంటూ వ్రతాన్ని నిర్వహించుకున్నారు. ఉదయం రాజన్న ఆలయంలోని పార్వతీ అమ్మవారికి ఆలయ ప్రధానార్చకులు నమిలకొండ ఉమేశ్, ఈశ్వరగారి సురేశ్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మీ ఆలయంలో సుహాసినులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు,ఆలయ అర్చకులు,వేద పండితులు పాల్గొన్నారు.

ముస్తాబాద్, అగస్టు 16: మండలంలోని గ్రామాల్లోని ఆలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమ , నిత్య పూజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మద్దికుంట శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ పూజరి మెట్ట రామశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో పాటు కుంకుమ పూజలు నిర్వహించారు. వివిధ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మి పూజ చేసి నైవేద్యం సమర్పించారు.

చందుర్తి,ఆగస్టు 16: చందుర్తి మహాలక్ష్మీ ఆలయంతో పాటు మల్యాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలను సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారి ఆలయాలకు చేరుకొని వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో చేశారు. ఏటా శ్రావణమాసంలో జరిగే వేడుకలకు గ్రామస్తులతో పాటు, పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణాచారితో పాటు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.

ముస్తాబాద్: వాయినం ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు

చందుర్తి: కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

నూతన కార్యవర్గం

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 16: రాజన్న సిరిసిల్ల జిల్లా క్లాత్ బ్యానర్ ప్రింటింగ్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శుక్రవారం నెహ్రూనగర్ అంబాభవానీ ఆలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ద్యావనపల్లి పండరినాథ్, ఉపాధ్యక్షుడిగా కుసుమ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కుందన విష్ణు, కోశాధికారిగా కుసుమ కమలాకర్, కార్యదర్శిగా బూర నరేశ్‌ను ఎన్నుకున్నారు. ఇక్కడ యెల్ది చక్రపాణి, గుండేటి రాజేశం, ఎక్కల్‌దేవి శ్రీనివాస్, కోడం వెంకటేశం, గుండేటి వేణు, ఎక్కల్‌దేవి లక్ష్మీనర్సు ఉన్నారు.

చెక్కుల పంపిణీ

రుద్రంగి, ఆగస్టు 16: మండలం లోని 11 మంది లబ్ధిదారులకు మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య